## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 77 ఆదివారం, జూన్ 16, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల :2




# ఓఆర్ఆర్ యూనిట్‌గా విపత్తు నిర్వహణ

### వర్షాకాలంలో పటిష్ట చర్యలు చేపట్టాలి: సీఎం రేవంత్‌రెడ్డి

### ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు హోంగార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలి


### మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్: ఔటర్ రింగ్‌రోడ్డు యూనిట్‌గా తీసుకొని విపత్తు నిర్వహణ జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తాతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. వానల వల్ల తలెత్తే సమస్యల పట్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ఎలాంటి చర్య లు తీసుకుంటున్నారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిజికల్ పోలీసింగ్ విధా నం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్య లు చరపట్టాలని సూచించారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హోమ్ గార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కూడా ఆదేశించారు. జంటనగరాల్లో ఇప్పటికే వరద తీవ్ర త ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను గుర్తించామ ని, వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అధికారులు సీఎంకు వివరించారు. నీరు వచ్చి చేరే ప్రాంతాల నుంచి వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్టలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# నాడు కరెంట్ ఉంటే వార్త.. నేడు పవర్ లేకుంటే వార్త: కేసీఆర్ సీరియస్ లేఖ



హైదరాబాద్: తెలంగాణలో రాజకీయ కక్షతోనే నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేశారని అన్నారు మాజీ సీఎం కేసీఆర్. కుట్రలతోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, తాజాగా జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ 12 పేజీల లేఖ రాశారు. ఈ లేఖలో కేసీఆర్..'రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లల్లో విద్యుత్ సంక్షోభం విపరీతంగా ఉంది ఇది జగమెరిగిన సత్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అత్యంత దారుణంగా ఉన్న విద్యుత్ రంగం వల్ల ఏ ఒక్క సెక్టార్ కూడా సక్రమంగా నడవలేకపోయింది. రాష్ట్రంలో పవర్ హాలిడేలు, కరెంటు కోతలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. నాడు గ్రామాల్లో ఉదయం మూడు గంటలు, సాయంత్రం మూడు గంటలు కరెంటు కోతలు ఉండేవి. త్రీఫేస్ కరెంట్ కావాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దీన్ని అధిగమించేందుకు తెలంగాణకు చట్ట ప్రకారం 53.89% ఆంధ్రప్రదేశ్‌కు 46.1 శాతం కేటాయించి ఆ విధంగా పది సంవత్సరాల పాటు విద్యుత్‌ను వినియోగించుకోవాలని నిర్దేశించింది. విభజన చట్టాన్ని ఉల్లంఘించి ఆనాటి ప్రభుత్వం తెలంగాణకు కరెంటు సరఫరా ఇవ్వకుండా 1500 మెగావాట్లు గ్యాస్ ఆధారిత విద్యుత్ రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి 2,400 మెగావాట్ల లోటు ఏర్పడింది. మొత్తంగా ఐదు వేల మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్ రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. దీన్ని అధిగమించి కొత్త ప్రాజెక్టులు నిర్ణయించి కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7778 మెగావాట్లు విద్యుత్తు 20000 మెగావాట్లకు పైచిలుకు చేరటం మా ప్రభుత్వానికి నిదర్శనం తెలంగాణలో ఒకప్పుడు కరెంటు ఉంటే వార్త ఇప్పుడు కరెంటు పోతే వార్త. రాజకీయ కక్షతో నన్ను అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిటీ ఏర్పాటు చేసింది. కరెంటు కోసం తెలంగాణలో అప్పటి మా ప్రభుత్వం గణనీయంగా మార్పు చూపించి అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.



# అధికారంలో ఉన్నామని కక్ష సాధింపు చర్యలు, ప్రజావ్యతిరేక పనులు చేయవద్దు:

### టీడీపీ శ్రేణులకు చంద్రబాబు హితవు

ఏపీ సీఎం చంద్రబాబు నేడు టీడీపీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, బూత్ స్థాయి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత 20 ఏళ్లలో గెలవని చోట కూడా ఈసారి విజయం సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో 57 శాతం ఓట్ షేర్ సాధించిందని వివరించారు. కూటమి విజయాన్ని కార్యకర్తలకు అంకితం చేస్తున్నానని వెల్లడించారు. ఎన్నికల్లో మూడు పార్టీల కార్యకర్తలు అద్భుతమైన సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన కార్యకర్తల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు కార్యకర్తలు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. అయితే, ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చిందని కక్ష సాధింపు చర్యలు, ప్రజావ్యతిరేక పనులు చేయవద్దని క్యాడర్ కు చంద్రబాబు హితవు పలికారు. అదే సమయంలో... ఎమ్మెల్యేలు, నేతలు కిందిస్థాయి కార్యకర్తలను విస్మరించకూడదని స్పష్టం చేశారు. బాధ్యతతో, చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు మళ్లీ ఆదరిస్తారని సూచించారు. ఇక, గతంలో ఏర్పాటు చేసిన చోటే మరో 100 రోజుల్లో అన్న క్యాంటీన్లు పునఃప్రారంభిస్తామని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి త్వరలోనే నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎవరు, ఎక్కడ, ఏ విధంగా సేవలు అందించారో, ఏ మేరకు పనిచేశారో అధ్యయనం చేసి పదవులు కేటాయిస్తామని చెప్పారు. నేతలు, కార్యకర్తలు సాధికారత సాధిస్తే పార్టీ పునాదులు బలంగా ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# నేను నిర్వర్తించబోయే శాఖలు నా మనసుకు దగ్గరగా ఉన్నాయి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎంగా నియమితుడైన జనసేనాని పవన్ కల్యాణ్ తాజాగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయనకు డిప్యూటీ సీఎం పదవితో పాటు పలు ఇతర శాఖలు కూడా కేటాయించడం తెలిసిందే. దీనిపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తాను నిర్వర్తించబోయే శాఖలు తన మనసుకు, జనసేన మూల సిద్ధాంతాలకు చాలా దగ్గరగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక.. ఈ శాఖలన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేవి, ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు చేర్చేవిగా తాను భావిస్తున్నట్టు తెలిపారు.

### రాష్ట్రంలోని సమస్యలపై నాకు అవగాహన ఉంది

2008 నుంచి ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్న నేను ఉభయ తెలుగు రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించాను. 2019 ఎన్నికలకు ముందు ప్రజా పోరాట యాత్రను ప్రజల సమస్యల అవగాహన, మౌలిక సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసమే చేపట్టాను. చాలా లోతుగా ఆనాడు స్వయంగా పరిశీలన జరిపాను. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై బలమైన అవగాహన ఏర్పడింది.

### గ్రామాల్లో సమస్యలు కళ్ళారా చూశాను

విశాఖ మన్యంలో పర్యటిస్తున్నపుడు కురిడి అనే గిరిజన గ్రామానికి వెళ్ళాను. ఆ గ్రామ ఆడపడుచులు గుక్కెడు నీళ్ళ కోసం తాము పడుతున్న అవస్థలు చెబుతూ, అక్కడి బావిలో కలుషితమైపోయిన నీటిని చూపించారు. ఆ ప్రాంతంలోనే తోటవలస గ్రామానికి వెళ్లినప్పుడు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆ ఊరివాళ్ళు వివరించారు. గోదావరి జిల్లాలకు వెళ్లినప్పుడు పలు మత్యకార గ్రామాలవాసులు తాగు నీటి కోసం ఎన్ని ప్రయాసలుపడుతున్నామో చెప్పారు. గ్రామీణ అభివృద్ధి – దేశాభివృద్ధి అనే నినాదం నామమాత్రంగా మిగిలిపోవడాన్ని గమనించాను. గుక్కెడు మంచి నీరు కోసం మైళ్ళ దూరం వెళ్లి ప్రయాసతో బిందెడు నీరు తెచ్చుకుంటున్న ఆడపడుచుల అవస్థలు చూసాను. కాలుష్యమయమైన జల వనరులనే తాగు నీరుగా తప్పని పరిస్థితులలో వాడుకుంటున్న పల్లెవాసులను గమనించాను. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జల్ జీవన్ మిషన్ ద్వారా పల్లెలకు రక్షిత తాగు నీరు అందించి ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తాను.



# జులై 15 నాటికి ఇంటర్ విద్యార్థులకు బ్యాక్ ప్యాక్: మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం

మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నేడు సమీక్ష నిర్వహించారు. విద్యా రంగం మౌలిక సదుపాయాలు, డ్రాప్ అవుట్స్ తదితర అంశాలపై చర్చించారు. విద్యావ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడుతున్నట్టు లోకేశ్ తెలిపారు. ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వాలని కీలక నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వకపోవడం పట్ల లోకేశ్ ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులతో అన్నారు. తక్షణమే పాఠ్యపుస్తకాల పంపిణీ కి ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2 పనులు, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను లోకేశ్ ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా మధ్యాహ్న భోజన పథకం డైరక్టర్ అంబేద్కర్ కు లోకేశ్ సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్ కు సంబంధించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.





## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ హుజూరాబాద్ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రాజు..

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 15:బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గారిని ఢిల్లీ లోనీ హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయాడమైనది . ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించడం సంతోషంగా ఉందని రాజు అన్నారు.బీజేపీ హుజురాబాద్ మండల శాఖ తరుపున శు భాకాంక్షలు తెలియజేసినారు.



## ప్రైవేట్ విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేత

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 15: ప్రైవేట్ విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలోశనివారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత కరోనా కాలం నుండి జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని తెలిపారు .వచ్చిరాని లైన్ అకౌంట్లు , జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే ఈ పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య సమస్యలు మరింత భారమవుతున్నాయ న్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో 100 శాతం ఫీజు రాయితీ అందిం చాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జయందర్, చట్ల శంకర్, రాజకుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట కలెక్టర్ ఎస్ వెంకట్రావు బదిలీ... ఆయన స్థానంలో వనపర్తి జిల్లా కలెక్టర్....... తేజస్ నందలాల్ పవర్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు బదిలీ కావడం జరిగింది ఆయన స్థానంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ రావడం జరిగింది ఆయనకు పలువురు జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు కలెక్టర్ మాట్లాడుతూ.... సూర్యాపేట జిల్లాను అగ్రస్థానంలో నిలపడమే నా కర్తవ్యం అని తెలియజేశారు పరిపాలన విభాగంలో జిల్లా యంత్రాంగం అందరూ నాతో పరస్పరం కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు



## పూర్తయిన వారాంతపు సంత వేలంపాట

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని వారాంతపు సంత వేలం పాట పూర్తయింది. శనివారం ప్రత్యేక అధికారి చామల రమణారెడ్డి సమక్షంలో గ్రామ కార్యదర్శి భీమా రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా రూ. 7,74,000 లక్షలకు అనంతుల వెంకన్న అనే వ్యక్తి దక్కించుకున్నాడు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం అదనంగా 1,25,000 రూపాయలు కి పాట పాడడం పట్టణ ప్రజలను ఆశ్చర్య పరిచింది. జూన్ 15, 2024 నుండి జూన్,15, 2025 వరకు కొనసాగుతుందని కార్యదర్శి భీమా రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో... వేలంపాట పోటీదారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుర్తింపు లేని కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలను గుర్తించండి

### నిబంధనలు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తాం ఏఐఎస్ఎఫ్

### ఫీజులు నియంత్రణ చట్టం అమలు ఇంకెప్పుడు.

### ఏఐఎస్ఎఫ్ హుజూరాబాద్ మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతి....



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 15: గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను అడ్మిషన్ ముసుగులో ఫీజులు మూత మోగిస్తున్నాయని గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆయా ఆయా పాఠశాలను సీజ్ చేయాలని లిఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి దోమ్మాటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక హుజురాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజున ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా,దోమ్మాటి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకుండానే అడ్మిషన్ చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి అని అన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న మండల విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారే తప్ప గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలలో పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా తలపిస్తు.మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి ఆయా ఆయా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోక పోవ డంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురికలుపుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు 25% ఫీజు రాయితీ ఇవ్వాలని నిబంధనలు ఉన్న ఆ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు జర్నలిస్ట్ పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆశను ఆశరాగా మలుచుకున్న. కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు దోపిడీకి పురి కలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి కార్పొరేట్ విద్యాసంస్థల కరికులం పేరుతో విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజులు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ మండల సమితి డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, అనూప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనపై శిక్షణ కార్యక్రమం

### -ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మాడలంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ యందు జరిగిన జాతీయ నులి పురుగు (నట్టలు) నిర్మూలన పై శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ చిలుక రవీందర్.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి తొమ్మిది సంవత్సరాలలోపు ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పిల్లలకు 20వ తేదీ, 27వ తేదీన నులి పురుగు నిర్మూలన కోసం అల్బెండాజోల్ టాబ్లెట్ వేయించాలి అని నులి పురుగులు (నట్టలు ) ఉన్న పిల్లలు పోషక ఆహార లోపంతో రక్త హీనతతో ఎప్పుడు నీరసంగా అలసటతో ఉంటారు పొట్ట లావుగా వుండి నిండు కుండ మాదిరిగా ఉంటుంది శారీరక పెరుగదల లోపంతో మానసిక అభివృద్ధిలో మందకొడిగా వుంటారు. వీరిని గమనించాలి ఇలాంటి వారికి తప్పనిసరిగా నులి పురుగుల నిర్మూలన మాత్ర అల్బెండాజోల్ టాబ్లెట్ ను అన్నం తిన్న తరువాత ఇరవై నిమిషాల తరువాత నోట్లో వేయించి నమిలి మింగేలా చూడాలి జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం రోజున కచ్చితంగా 100శాతం మనమంతా కలిసి మన మండలంలోని చిన్నారులకు మంచి ఆరోగ్యవంతమైన పిల్లల కోసం అల్బెండాజోల్ టాబ్లెట్ ను వేయించే మహాయజ్ఞం లో మనమందరం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రావు డాక్టర్ శైలేంద్ర , ఎస్ హెచ్ ఓ ప్రసాద్ రవి నాయక్ మండలంలోని వివధ ప్రధనోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీలు మొదలగు వారు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని దానికి ప్రజలు సహకారం అందించాలని కోరారు రానున్న రోజుల్లో 13 వేల ఉపాధ్యాయ పోస్టులను ఈ ప్రభుత్వం చేపడుతుందని దానికి డీఎస్సీ అభ్యర్థులు సమాయత్తం కావాలని కోరారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను అందించడమే కాకుండా మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా అందిస్తుందని తెలియజేశారు విద్యార్థుల పట్ల ఏ ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం వహించరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో... భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు జిల్లా విద్యాధికారి అశోక్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎస్ఐ కుటుంబానికి భద్రత చెక్కును అందించిన కమిషనర్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 15రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాచారం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎస్ఐ జంగయ్య కొడుకులు ప్రవీణ్ కుమార్, సందీప్ కుమార్ లకు కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ ఏడు లక్షల తొంభైమూడు వేల ఎనిమిది వందల తొంబై ఎనిమిది రూపాయల భద్రత చెక్కును అందజేసినారు.వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మల్కాజ్గిరి మండలంలో ని సమస్యలు పరిష్కరించండి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 15 జూన్ మల్కాజ్గిరి మండల తాసిల్దార్ కె.వి.వి సీతారాం ని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇందులో మండలం లోని సమస్యలు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా తాసిల్దార్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనంత లక్ష్మి ,రాజేష్ , డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, సాయి సురేష్, గోపాల్ జగదీష్ చారి,నరేందర్, ఉదయ్ పాల్గొన్నారు.




## మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్ చేతుల మీదుగా వై పి ఎల్ యాదవ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 15 మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ నందు జరిగిన సమావేశం లోతెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్ర రాజు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ రవిందర్ యాదవ్ మరియు గోగుల రాజు యాదవ్ కలిసి వై పీఎల్ యాదవ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది మున్సిపల్ కమిషనర్ గారు సంఘం సభ్యుల తో మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్సాహానిస్తాయని యాదవుల ఐక్యత కోసం , యువతలో చైతన్యం తీసుకురావడం కోసం ఉత్సాహంగా టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నటువంటి ఆర్గనైజర్లకి, యాదవ యువతకు యాదవ పెద్దలకి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో లితెలంగాణ యాదవ మహాసభ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ గౌరవాధ్యక్షులు నేతుల వెంకన్న యాదవ్ ఉపాధ్యక్షులు రేఖా దేవేందర్ యాదవ్ పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ద బోయిన రవి యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు రేఖ నవీన్ యాదవ్, 29 వ వార్డు అధ్యక్షులు జక్కుల వెంకట్ యాదవ్, 31వ వార్డు అధ్యక్షులు జిలుగుల రాజశేఖర్ యాదవ్, జిల్లా యాదవ జర్నలిస్ట్ కన్వీనర్ జంగిలి మధు జిల్లా యాదవ్, యూత్ సెక్రెటరీ నూకల రాకేష్ యాదవ్ దండి గుమాకర్ యాదవ్, దేవర బోయిన రవి యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు...



## దివ్యాంగులకు బ్రింగ్ స్మాల్ ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్లు పంపిణి

జానసముద్రం వనపర్తి జూన్ 15.దివ్యాంగుల కు చేయూత అందించడంలో భాగంగా నేడే బ్రి%శీ%గ్ స్మాల్ ఫౌండేషన్ తరపున వీల్ చైర్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. బ్రే%శీ%గ్ ఏ స్మాల్ ఫౌండేషన్ కూడా ఎల్లప్పుడు వారి సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. వారి సేవలు రాబోయే కాలంతో కూడా ఇలాగే కొనసాగించాలని సూచించారు. చిత్రంలో వనపర్తి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, మరియు కలెక్టర్ తేజ్ నాంద్, పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. అడిషనల్ డి ఆర్ డి ఓ భీమయ్య. చిన్న పిల్లల దివ్యాంగుల తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల

### ఎంపీ ఈటల రాజేందర్ ను ఘనంగా సత్కరించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర ఆరవ పండగ ఏడవ వార్షికోత్సవం బోనాల పండగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య ముదిరాజ్,ఆలయ కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్,పెంటబోయిన రాము,ప్రధాన కార్యదర్శి కనకబోయిన నాగరాజు,కనకబోయిన గోపాల్,ఆర్మూళ్ళ జంగిర్,భోనగిరి బాలరాజు,పొన్న మహేష్,రాజమల్లేష్,ప్రజా ప్రతినిధులు భక్తులు ముదిరాజ్ సంఘం సభ్యులు యువకులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి:కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు వైద్యాధికారులకు సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాపారావు,మండల వైద్యాధికారులు,ఎంపీడీవోలు,మండల పంచాయతీ అధికారులతో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలపై సమీక్షించారు.వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో శానిటేషన్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు.పాము,కుక్క కాటుకు వేసే సూదులను నిల్వ ఉంచుకోవాలన్నారు.



## పేద కుటుంబానికి ఆర్థికసాయం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన చిట్టానోజు రాజన్నరేకుల ఇల్లు పై కప్పు ఇటీవల పడిన వానగాలికి పిడుపడి రేకులు మొత్తం ద్వంసం అయ్యాయి వారి కుటుంబానికి ఆసరాగా మేమున్నాం అంటూ విశ్వ బ్రాహ్మణ సంగం నాయకులు ముందుకచ్చి 22000 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, జిల్లా, మండల నాయకులు, శ్రీరాముల వెంకటేష్, గురువయ్య, రామచంద్రం, శ్రీనివాస్, రమేష్, అశోక్, దేశిరాజు వెంకటేష్, నాగరాజు ,పాల్గొన్నారు .

## నకిలీ విత్తనాలు, గంజాయి, గుట్కా అమ్మకాలు చేస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం

### తుంగతుర్తి సీఐ శ్రీను, ఎస్సై ఏడుకొండలు

### పోలీసుల కళాజాత అవగాహన సదస్సు



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 జనసముద్రం న్యూస్సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలో సూర్యాపేట పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఎస్సై ఏడుకొండలు మాట్లాడుతూ..... రైతులు దేశానికి వెన్నెముక లాంటివారు అటువంటి వారికి నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే రైతు నష్టపోయి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారు కావున పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ షాప్ ల వారు నకిలీ విత్తనాలు అమ్మ రాదని ప్రతి దానికి బిల్లు రికార్డ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది ఇతర రాష్ట్రాలు ఇతర జిల్లా నుంచి వచ్చి కూడా పత్తి మిరప విత్తనాల అమ్ముతూ రైతులు నష్టపరుస్తున్నారు. కావున రైతులు మోసపోకుండా ఉండడానికి ఈ యొక్క అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు తెలంగాణలో ఎక్కువ సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల కూడా ప్రముఖంగా ఉండాలని ఇష్టం వచ్చిన లింకులు, ఓటీపీ మోసపోవద్దని హెచ్చరించారు. కిరాణం షాపులలో గుట్కా అమ్మిన పిడి యాక్ట్ నమోదు చేస్తున్నట్లు హెచ్చరించారు. గ్రామాల్లో ఎటువంటి సంఘటనలు జరిగిన తక్షణమే పోలీస్ శాఖ 100 కాల్ వారికి తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా పోలీస్ కళాజాత బృందం, ఎల్లయ్య గోపి,కృష్ణ, చారి, సైదులు, రవి ,బుచ్చి రాములు, నాగరాజు స్థానిక ప్రజలు, పాల్గొన్నారు

## ఉచిత విద్యను అందించటానికి ముందుకు వచ్చిన అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు తండ్రి లేదా తల్లి ని కోల్పోయిన పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రాగంపేట గ్రామంలో దీకొండ మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈయనకు ఇద్దరు చిన్న పిల్లలు వీరి గురించి తెలుసుకున్న అక్షయ ప్రవేట్ పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పతంతో వెంటనే ఇద్దరు చిన్న పిల్లల కు ఉచిత విద్యను అందివడానికి ముందుకు వచ్చారు. తండ్రి లేదా తల్లి కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్యను అందివడం మంచి నిర్ణయం అని ఈ పేదకుటుంబం ఎంతో ఆనందించారు. ఇది తండ్రి,తల్లిని కోల్పోయిన అనాథ పిల్లలకు అందరికి మేము ఉన్నామంటూ ఈ నిర్ణయం అందరికి కొనసాగుతుంది అని అక్షయ స్కూల్ యాజమాన్యం అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ మహేందర్ ఇద్దరు పిల్లలకు ఉచిత విద్య అందించడానికి ముందుకొచ్చిన అక్షయ స్కూల్ యాజమాన్యం మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అక్షయ స్కూల్ యాజమాన్యం కారాస్పాండేట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి, క్రి, శే,,దీకొండ మహేందర్ కుటుంబ సభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతీ, దీకొండ రమేష్ తదితరులు హాజరయ్యారు.






## సాధారణ భోగీల సంఖ్యను పెంచాలి-సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్

### దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమంలో భాగంగా భువనగిరిలో ఉత్తరాల కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 15 ప్రతి రైల్లో సాధారణ భోగిల సంఖ్యను పెంచాలని, ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా బోనగిరిలో శనివారం నాడు పవన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సాధారణ భోగిల కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాలను పంపించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామని, గాంధేయ మార్గంలో ప్రజలను చైతన్యం చేస్తూ ఉత్తరాలను పంపిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 60 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా ప్రయాణం చేస్తున్నారని సాధారణ భోగిల్లో ప్రయాణించే వారి పరిస్థితి దయనీయంగా, అగమ్య గోచరంగా ఉందని, కావున సాధారణ భోగిలను కనీసం ఐదుకు పెంచాలని కోరారు. భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో రోజువారి ప్రయాణం చేసే ప్రయాణికులు శ్రీధర్, చంద్రశేఖర్, రవి, యాకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరి ఇద్దరిపై కేసు నమోదు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:




జనసముద్రం న్యూస్ వరిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బొడిగె రాములు వలిగొండ వ్యవసాయ మార్కెట్ వద్ద పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు.బాధితుడు చుట్టుపక్కల ప్రాంతాలను వెతికిన లభ్యం కాలేదు.మందాపురం గ్రామానికి చెందిన బండారు సత్యనారాయణ వద్ద వాహనం కనిపించగా,బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై విచారించగా వాహనాన్ని కౌకుంట్ల సోమిరెడ్డి వద్ద కొన్నట్లు తెలిసింది.శనివారం ఈ ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు అయింది.



## వనపర్తి జిల్లా నూతన కలెక్టర్

వనపర్తి జిల్లాకు సురభ్ని ఆదర్ను కొత్త కలెక్టర్ను ప్రభుత్వం నియమించింది. ఆయన 2018 ఐఏఎస్ బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లాలో మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు నిర్వహిస్తూ తొలిసారిగా వనపర్తి కలెక్టర్గా నియమితులైన్నారు. ప్రస్తుత కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వనపర్తి జిల్లా కలెక్టర్గా ఫిబ్రవరి 1, 2023లో బాధ్యతలు తీసుకున్నారు. ఇపుడు సూర్యాపేటకు బదిలీ అయ్యారు.

## నిరంకుశ"ఉపా"చట్టాన్ని రద్దు చేయాలి

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 15బీ అభివృద్ధికి ఆమడ దూరంలోఅట్టడుగున దుర్భర జీవితాలను కొనసాగిస్తున్న ప్రజల పక్షాన నిలబడి రాజ్యాంగ పరిధిలో పోరాడుతున్న పౌరహక్కులనేతలు,రచయితలు,సామాజిక ఉద్యమకారులపై"ఉపా"చట్టంక్రింద అక్రమాకేసుల్లో అరెస్టులు చేస్తూ సంవత్సరాల తరబడి జైలు లో బంధిస్తూ,ప్రభుత్వాలు కక్షసాధింపు ధోరణులకు పాల్పడుతున్నాయి.ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతులకు అడ్డుకట్ట వేసేందుకే పాలకులు"ఉపా"చట్టాన్ని ఆయుధంగా చేసుకుని రాజ్యాంగం ద్వారా లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు."ఉపా" చట్టం కింద అరెస్టు కాబడి ఏళ్ళ తరబడి అక్రమంగా నిర్బంధించిన వారిపై చేసిన ఆరోపణలను ప్రభుత్వాలు కోర్టుల్లో నిరూపించ లేకపోతున్నాయి. 14 ఏళ్ల క్రితం నాటి అంశాన్ని ఇప్పుడు తిరగదోడి ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్,కాశ్మీర్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్ షౌకత్ హుస్సేన్ లతో పాటు మరికొందరి పై "ఉపా"చట్ట కింద కేసు నమోదుచేసేందుకు అనుమతి నివ్వడం అప్రజాస్వామికం, అన్యాయం.దేశంలోని ప్రజాస్వామి కవాదులను, రచయితల ను,మేధావులను, హక్కుల కార్యకర్తలను,ప్రగతిశీల విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసేందుకు పాలకులు దుర్వినియోగపరుస్తున్న"ఉపా" చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని హుజురాబాద్-జనసాహితీ, మండలి సభ్యులు .ఆవునూరి సమ్మయ్య,కన్వీనర్..ముక్కెర రాజు,సభ్యులు, పల్కల ఈశ్వర్ రెడ్డి,సభ్యులు. రవిశంకర్ శుక్లా,లు. డిమాండ్ చేశారు.

## గుండెపోటు తో వ్యక్తి మృతి.



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ పల్లె సతీష్ :హుజురాబాద్ మండలం లోని పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన ఆకుల విజయ్ కుమార్ (47) శుక్రవారం రాత్రి గుండెపోటు తో మృతి చెందాడు..స్థానికుల వివరాల ప్రకారం పెద్ద పాపయ్య పల్లె లో కిరాణం షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.సౌమ్యుడు,అందరితో కలివిడిగా వుంటూ జీవితం సాగిస్తున్న క్రమం లో ఇలా జరగడం బాధాకరం అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు..విజయ్ కుమార్ కి భార్య సమత(45)కూతురు కావ్య( 21) కుమారుడు సత్య (17)ఉన్నారు..





## ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ సహకారంతో హరితహార కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:-స్టేట్ స్ట్రీట్ ఫౌండేషన్,మోటివేషన్ ఇండియా, సుధాకర్ చారిటీల సంయుక్త ఆధ్వర్యంలో రాయరావుపేట గ్రామంలో గల ప్రభుత్వ గుట్టల ప్రాంతంలో 5వేల సీడ్ బాల్స్ సీతాఫలం,నేరేడు,సపోట,ఎలుగ,మర్రి,రాగి వివిధ రకాల విత్తనాల మట్టి బాల్స్ ను 120 మంది స్టేట్ స్ట్రీట్ వాలంటీర్స్ ధ్వారా విసరడం జరిగినది.అదేవిధంగా దాయర నుండి నెమరగోముల బస్టాప్ వరకు 250 మొక్కలను రోడ్డుకు ఇరు వైపుల నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ స్ట్రీట్ ప్రతినిదులు,మోటివేషన్ ఇండియా ప్రతినిధులు ప్రవీణ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## హుజురాబాద్ లో జిల్లా కోఆర్టును ఏర్పాటు చేయాలి

### హుజురాబాద్ సీనియర్ న్యాయవాదులు డిమాండ్

హుజురాబాద్ న్యూస్ 15 జూన్ హుజురాబాద్ కి జిల్లా కోర్టు ను మంజూరు చేయాలని హుజురాబాద్ సీనియర్ న్యాయ వాదులు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల హుజురాబాద్ న్యాయవాదులకు భారీగా నష్టం జరిగిందని వారు మండి పడుతున్నారు. 2014 లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటు చేసి తమకు నష్ట%శీ% కలిగించిందని వాపోతున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హుజురాబాద్ కోర్ట్ ను సిద్దిపేట,హన్మకొండ జిల్లాల పరిధిలోకి విభజన జరగడం వలన అందరికి జరిగిన న ష్ట%శీ% కన్న న్యాయవాదులకు ఊహించని నష్టం జరిగిందని చెబుతున్నారు. కరీం నగర్ జిల్లా పరిధిలోని ప్రాంతాలను సిద్దిపేట, హన్మకొండ జిల్లాలుగా మార్చడం వలన హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఎల్కతుర్తి , భీందేవరపల్లి, కమలాపురం, లకు చెందిన మూడు మండలాలు, సిద్దిపేట పరిధిలోకి విభజించబడిన కోహెడ, హుస్నాబాద్, అక్కన్నపేట తదితర మాడలాలకు చెందిన వంగర భీమాదేవర పల్లి మండలాలు హన్మకొండ జిల్లాల పరిధిలోకి వెళ్లాయి. ఇదిలా ఉండగా హుజురాబాద్ కోర్టులో నాలుగు కోర్ట్ లు ఉన్నాయి. రెండు క్రిమినల్ కోర్టులు ఒక సివిల్ కోర్టు మరియు సబ్ కోర్ట్ లు నాలుగు ఉన్నాయి. మొత్తం దాదాపు పదిహేను కోర్థుల పరిధి ఉండగా జిల్లాల పుణ్యమా అని మాజీ ముఖ్య మంత్రి చలవ వల్ల ప్రస్తుతం కేవలం ఆరు మండలాలు మాత్రమే ఉండడం గమనార్హం. ప్రత్యేక తెలంగాణ కోసం న్యాయవాదులు అలుపెరుగని పోరాటం చేయడం వలెనే ఈ దౌర్భాగ్యం ప్రాప్తమైందని న్యాయవాదులు గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ వైఫల్యా లను సరి చేస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి పై విషయం లో చొరవ తీసుకొని తమకు జిల్లా కోర్టు మంజూరు చేయాలని కోరుతున్నారు జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కోర్ట్ పరిధి తగ్గడం వలన కేసుల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఫలితంగా తాము పూర్వ వృత్తుల్లో కి పోతున్నట్లు మా ప్రతినిధి కి తెలిపారు. కోర్టు పరిధిలో పదిహేను మండలాలు ఉన్నప్పుడు పది కోట్ల రూపాయల వ్యయం తో అన్ని హ0గులతో ఎనిమిది కోర్టులు న డిచే విధంగా భవనం నిర్మాణమై0దని అందుకోసమైనా జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలనీ ముఖ్య మంత్రి ని సీనియర్ న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు.



## చెరువులో చేపట్టిన అక్రమ పనులను తొలగించాలి:ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భువనగిరి మండలం వడపర్తి నుంచి వచ్చే రాచకారవ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు .భువనగిరి చెరువు సుందరీకరణ,హైలెవెల్ కెనాల్ పనులను మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. చెరువులో చేపట్టిన అక్రమ పనులను తొలగించాలన్నారు.చెరువులోకి నీరు వచ్చే అడ్డంకులను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు స్థానిక పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

ఖానాపూర్ జన సముద్రం న్యూస్ జూన్ 15దస్తురాబాద్ మండలంలోని చెన్నూర్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు యువకుడు బావిలో పడి మృతి చెందిన ఘటన చెన్నూరు శివారులో జరిగింది చెన్నూరు గ్రామంలోని శుక్రవారం రోజున నాయిని శివకుమార్ తాగునీరు కొరకు ఊరి శివారులో ఉన్న బావి వద్దకు వెళ్లి నీళ్లు తోడు తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు మృతుడి తండ్రి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు



## నిరుపేద కుటుంబానికి హార్దిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మాదారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గడ్డమీద సత్తమ్మ అనే మహిళ కుటుంబానికి రూ.5000/-వేల ఆర్థిక సహాయాన్ని మాదారం మాజీ సర్పంచ్ బానోతు లింగా నాయక్ అందించారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీరామ్,స్వామి యాదవ్,కూరెళ్ల నర్సింహా చారి,రాచకొండ బిక్షపతి,బడుగు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై టాస్క్ ఫోర్స్, పోలీసుల రైడింగ్

### చాకచక్యంగా వ్యవహరించి ఇసుక ట్రాక్టర్లను చేజిక్కించుకున్న జమ్మికుంట పోలీస్ శాఖ



జనసముద్రం జమ్మికుంట (టౌన్)న్యూస్ ప్రతినిధి: 15 జూన్కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో గల జమ్మికుంట మండలంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ మెరుపు దాడులు నిర్వహిస్తుంది.అర్ధరాత్రి వేళ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో భారీ మొత్తంలో ఇసుక ట్రాక్టర్లను జమ్మికుంట పోలీస్ శాఖ తో పాటుగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్, యస్.బి. సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటున్నారు.తనుగుల, గంగ్రపల్లి, విలాసాగర్ నుండి వచ్చే అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు సమాచారం.హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జీ తెలిపారు.యజమానులు,



డ్రైవర్లపై చట్టపరంగా చర్యలు తీసుకునే దిశగా పోలీస్ శాఖ అడుగులు వేస్తుందని కరీంనగర్ జిల్లా కోర్టు కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ రైడింగ్ లో జమ్మికుంట (టౌన్) సిఐ వరంగంటి రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గుడిని ధ్వంసం చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి:బజరంగ్దళ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక ఉప్పలమ్మ దేవాలయాన్ని ఎవరో వ్యక్తులు గుడిని ధ్వంసం చేశారు.కావున వెంటనే కేసు నమోదు చేసి ఆ ఘటనకు పాల్పడిన వ్యక్తులను చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని బజరంగ్దళ్ భువనగిరి పట్టణ కన్వీనర్ పొన్నాల వినయ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ నవీన్,అక్షయ్,విజయ్ పాల్గొన్నారు.



## పేపర్ లీకేజీ పై విచారణ జరపాలి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆమనగంటి వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం సరికాదని పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ లో అవకతవకలు జరిగినట్లు ఒప్పుకున్నట్లే అన్నారు.



## దళితుని పై బండరాయితో దాడి

జన సముద్రం /జూన్ 15 వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామానికి చెందిన మాల పెరుమాళ్ళ వెంకటస్వామి పై బండ రాయి తో తలపై దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల గౌనికాడి సుధాకర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు ఎస్ఐ ని డిమాండ్ చేశారు. తేదీ 15.6 2024 ఈరోజు ఉదయం 9:30 గంటల ప్రాంతంలో దళిత మాల పెరుమాళ్ళ వెంకటస్వామి తమ స్వంత పొలంలో కంప చెట్లను నరకడానికి రోడ్డు పై వెళుతుండగా అదే గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల గవిని కాడి సుధాకర్ టీవీఎస్ లూనాపై వెనుక నుంచి ముందుకు వచ్చి వెంకటస్వామి అడ్డగించి కొడకా నీవు చేతబడి చేసి మందిని చంపే వాడివి రా మీమాల కొడుకులకే డిమాండ్ ఎక్కువ రా నిన్ను ఎలాగైనా చంపుతా అని దళిత వెంకటస్వామి చేతిలో ఉన్న గొడ్డలిని గొల్ల సుధాకర్ గుంజుకొని వెంకటస్వామి తలపై దాడి చేసే ప్రయత్నం చేశాడు వెంకటస్వామి వెంటనే కింద పడిపోయాడు అంతటితో ఆగకుండా పెద్ద రాయి బండ తీసుకొని ముఖం ఎడమ భాగాన దాడి చేయడం జరిగింది ఎక్కువ కులం మని అహంకార ఉద్దేశపూర్వకంగా పోలం పనికి రోడ్డు వెంట వెళ్తున్న దళిత మాల వెంకటస్వామిని బండరాయితో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నం చేసిన ఎర్ర గొల్ల సుధాకర్ పై హత్య ప్రయత్నం కేసు తో పాటు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు వనపర్తి జిల్లా డిఎస్పి వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వెంకట్ రాములు,శేఖర్,కంటే శివశంకర్, కంటే వెంకటస్వామి,జి రాజు, పి కురుమూర్తి, రోషన్న తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా మర్రి రాఘవయ్య జన్మదిన వేడుకలు.

### రక్తదాన శిబిరం నిర్వహించిన కార్మికులు.

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 15 :- ఎన్ ఎఫ్ ఐ ఆర్ జనరల్ సెక్రటరీ, ఎస్ ఇ ఆర్ ఇ ఎస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య 89 వ పుట్టినరోజు జన్మదిన వేడుకలు, మధిర బ్రాంచ్ కార్మికులు ఆధ్వర్యంలో బోనకల్ రైల్వే స్టేషన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ వారు నిర్వర్తించిన రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది కార్మికులు హాజరై ప్రియతమ నాయకుడు మర్రి రాఘవయ్య ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, పలువురి జీవితాలను నిలబెట్టడానికి ముఖ్యమైన రక్తాన్ని వారు దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.డి. ఏ.ఎన్ మధిర మరియు భద్రాచలం రోడ్ సెక్రటరీ జేమ్స్ పాల్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర బ్రాంచ్ సెక్రటరీ అనిల్ కుమార్, చైర్మన్ కాశిరెడ్డి మిగిలిన ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆదరణ సేవా ఫౌండేషన్ కి ఫ్యాన్ అందజేసిన బోనకల్ ప్రెస్ క్లబ్-1

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 15 :- మధిర పట్టణంలో ఆదరణ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హారిని నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో ఫ్యాన్ అవసరం ఉందని, ప్రెస్ క్లబ్ సభ్యులకి తెలియపరచగా స్పందించిన ప్రెస్ క్లబ్-1వెంటనే శనివారం సాయంత్రం వృద్ధాశ్రమానికి ఫ్యాన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి.వేలాద్రి, ట్రెజరీ షేక్ బాజీ షరీఫ్, సహాయ కార్యదర్శిలు వై.గౌతమ్, షేక్ బడే పాల్గొన్నారు.



## సీఈఓ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలి

### సామాజిక కార్యకర్త గంధం సైదులు

జన సముద్రం ప్రతినిధి మునగాల జాన్ 15

మునగాల గ్రామంలోని బీసీ కాలనీలో గణపవరం రోడ్లో ఎంపీపీ ఆఫీసుకు వెళ్లే దారిలో ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఉన్నది. ఎన్నో ఏళ్ల కింద నిర్మించిన ఈ భవనం ఈ వర్షాలకు ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి ఉంది. విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయంతో స్కూల్ టీచర్లు, విద్యార్థులు బిక్కుబిక్కుమంటున్నారు. ఈ విషయం మొన్న మునగాలకు వచ్చిన తమరి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. రెండు మూడు రోజుల్లో కలెక్టర్ గారు కూడా ఈ స్కూల్ కాడికి వచ్చి పరిశీలన చేస్తామన్నారు. ఈలోగా ఆ గదులు కూలిపోయి ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉన్నందున దయచేసి అప్పటి సీఈవో ఉత్తర్వుల మేరకు తొందరగా కూల్చి వేయించడంతో పాటు అట్టి కూల్చివేసిన గదుల స్థానంలో కొత్త వాటిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని శనివారం మునగాల ఎంపీడీవో కి ఆ స్కూల్ హెడ్మాస్టర్ పార్వతి భాయ్, సామాజిక కార్యకర్త గంధం సైదులు వినతి పత్రం అందించడం జరిగింది.

# హుజూరాబాద్ యం.యల్.ఏ. పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాధికారుల సమావేశం నిర్వహణ

**ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించిన ఎమ్మెల్యే.**





జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 జూన్కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోగల ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులకు తగు సూచనలు చేశారు.పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ పాఠశాలలోనే చేరెందుకు సంసిద్ధులను చేయాలని కోరారు.ఉచిత విద్య, వైద్యం ఇవే సామాన్యుడికి కావలసిన ప్రధాన అంశాలని పేర్కొన్నారు.జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభం అయిన నేపథ్యంలో హుజురాబాదు నియోజకవర్గంలో ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించడం ఇదే ప్రథమం కావడం విశేషం.ఇన్ ఛార్జీ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతలను నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అడుగులు వేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తనవంతుగా సమస్యలు పరిష్కారం కోసం శ్రమించేందుకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ.. సేవలు అందించేందుకు ముందు వరుసలో ఉంటానని, మండల ఇన్ ఛార్జీ విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజ కవర్గం లోని ఇన్ ఛార్జీ విద్యాశాఖ అధికారులు విడుపు శ్రీనివాస్, కె.నరసింహారెడ్డి లతో పాటుగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో ఎన్డీఏ కూటమి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకా తిరుమల, జూన్15 ద్వారకాతిరుమల గ్రామం రాష్ట్రదేవాలయాలలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల కి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొవ్వూరు ఎన్డీఏ కూటమి. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు.దేవస్థానం ఈవో ఆలయ అధికారులు ముప్పిడి వెంకటేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు స్వామి అమ్మవార్ల ప్రత్యేకదర్శనం పూజలు వేద పండితుల చేత ఆశీర్వచనం అనంతరం స్వామివారి శేష వస్త్రాన్ని స్వామివారి చిత్రపటంను తీర్థ ప్రసాదములు ఆలయ మర్యాదలతో ఈవో వేంద్ర త్రినాధరావు ఆలయ అధికారులు అందించారు. మీడియాతో. ఎమ్మెల్యే ముప్పిడివెంకటేశ్వరరావు మాట్లాడుతూ ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం నేను చేసే విధి నిర్వహణలో స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాను అని.కొవ్వూరు కూటమి ఎమ్మెల్యే గా గెలిపించినందుకు రాబోయే రోజుల్లో కొవ్వూరు నియోజవర్గ పరిధిలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలుఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తు యువత తమ వ్యక్తిగత సమాచారం తమ కార్యాలయం లో ఇవ్వాలని పరిశ్రమలు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీఎం మోడీ సహకారంతో రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారని. వారందరితో కలిసి ఏర్పాటు చేసిన ఈ కూటమి ప్రభుత్వంలో కొవ్వూరు నియోజవర్గానికి ఏమి కావాలోసాధించుకుంటానికి కూడా నేను సిద్ధంగా ఉంటానని కొవ్వూరు నియోజకవర్గం ప్రజలు తనపై ఉంచి నా ఈ నమ్మకాన్ని నిర్లక్ష్యం చేయకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా కొనసాగుతానని తెలుపుతూ. కొవ్వూరు నియోజకవర్గం అంటే ఇసుక వనరులు అధికంగా ఉంటుంది దానిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి సామాన్య ప్రజలకు ఇల్లు కట్టుకునే విధానం గా అందుబాటులో ఇసుక లభ్యమయ్యేటట్టు చేస్తామని.గత ప్రభుత్వంలో లాగా దోచుకో దాచుకో కార్యక్రమానికి తెర దింపుతామని. రానున్న ఆరు నెలల్లో ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చేందుకు ప్రణాళికతొలి ఐదు సంతకాలపై చంద్రబాబు ఆచరణ ను తప్పక అమలు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ఏలూరు జిల్లా సెక్రటరీ కూరాకుల బుజ్జి యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు, టిడిపిసీనియర్ నాయకులు.గువ్వల మావుళ్ళరావు, కొత్తపల్లి సుబ్బారావు టిడిపి నాయకులు, పాకనాటి సీఎం, ఏలూరు జిల్లా టిడిపి శ్రేణులు. గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్న వెంకన్న శ్రీవారి సేవలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారు మా వ్యవసాయ భూముల సమస్యలు పరిష్కరించి,పట్టాలు ఇప్పించాలని డిండి రైతుల విజ్ఞప్తి

డిండి గుండ్లపల్లి గ్రామ శివారులో
పట్ట కలిగిన స్వంత వారసత్వ వ్యవసాయ భూములను
వంశపారంపర్యంగా వ్యవసాయం చేస్తూ జీవనం
కొనసాగిస్తున్న చిన్న సన్నకారు రైతులు.
1954-55 సంవత్సరం నుండి
2008-09 వరకు ఆర్ఓఆర్, యాజమాన్య హక్కు పత్రాలు
కలిగి అన్ని లావాదేవీలు జరిపిన రైతులు





జనసముద్రం జూన్ 15: డిండి:-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని రెవెన్యూ గ్రామ శివారులో పట్టా కలిగిన 450 ఎకరాల వ్యవసాయ భూమి మండల కేంద్రానికి చెందిన 250 చిన్, సన్నకారు రైతు కుటుంబాలకు వారసత్వంగా సంక్రమిం చినాయి.ఇట్టి వ్యవసాయ భూములను వంశ పారపర్యంగా అనుభవిస్తూ వ్యవసాయం చేస్తూ జీవనము కొనసాగిస్తూ వస్తున్నారు.1954-55వ సంవత్సరము నుండి 2008-09వ సంవత్సరం వరకు రైతుల పేర్లతో ఆర్ ఓ ఆర్ మరియు పహానీలలో నమోదు చేయబడి పట్టాదారు పాసుపుస్తకాలు యాజమాన్య హక్కు పత్రములు సైతం రైతులకు అందించినారు.ఇట్టి రికార్డుల ఆధారంగానే పంట రుణాలు,పంట నష్టపరిహారము,క్రయవిక్రయాలు, లావాదేవీలు జరిపినారు.కానీ అనూహ్యంగా 2009వ సంవత్సరంలో డిండి ప్రాజెక్టు నిర్మాణ సమయంలో డిండి ప్రాజెక్టు నిర్మాణం కొరకు ఇట్టి వ్యవసాయ భూములను సేకరించినట్లు,రైతులకు నష్టపరిహారం చెల్లించినట్లు చూపి ఎలాంటి శాస్త్రీయత లేకుండా, రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అడ్డగోలుగా గుండ్లపల్లి డిండి రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 450 ఎకరాల వ్యవసాయ పట్టా భూమిని రికార్డులలో నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీరు పేరుతో రికార్డులో నమోదు చేశారు.దీని మూలంగా సుమారు దశాబ్ద కాలంగా ఇట్టి వ్యవసాయ భూములు రైతుల ఆధీనంలో ఉన్నా,సాగు చేస్తున్నా రైతులకు అందవలసిన వ్యవసాయ పంట రుణాలు,పంట నష్టము, వ్యవసాయ రుణమాఫీ,రైతు బంధు,రైతు బీమా పథకాలకు అనరులైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆపతి సమయంలో అవస్థలు పడుతున్నట్లు రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.ఇట్టి విషయమై గత తొమ్మిది సంవత్సరాల నుండి పలుమార్లు ప్రజాప్రతినిధులకు,అధికారులకు విన్నవించినా ఎటువంటి చర్య గైకొనకుండా తాత్సారము చేశారని,దశాబ్ద కాలంగా కాలయాపన చేశారే తప్ప ఫలితం మాత్రం శూన్యం అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుగా నమోదు చేయబడిన వ్యవసాయ భూములకు తిరిగి పట్టాలు ఇప్పించి చిన్న సన్నకారు రైతుల యొక్క ప్రయోజనాలు కాపాడి సదరు రైతులకు రైతుబంధు,రైతు బీమా మరియు ఇతర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చర్యలు గైకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాదులోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు రైతులు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో నల్లగంతుల రవి,వంగాల ప్రవీణ్ రెడ్డి,తుమ్మల ప్రశాంత్ రెడ్డి, నల్లగంతుల మల్లేష్ పాల్గొన్నారు. దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ చొరవ తీసుకొని ఇట్టి వ్యవసాయ భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి,ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలకు అర్హులను చేస్తారని చిన్న సన్నకారు రైతుల ఎదురుచూపులు



# రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కి నోటిస్ లు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం

## తాటికొండ సీతయ్య మండల పార్టీ అధ్యక్షులు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 15 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గత 10సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం లో అన్ని రంగాలలో వ్యవసాయం.. పరిశ్రమలకు. గృహాలకు.. అన్ని వర్గాల ప్రజలకు 24గంటలు నాణ్య మైన విద్యుత్ అందించిన కెసిఆర్ విద్యుత్ కమిషన్ పేరుతో నోటిస్ లు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఎంతో కష్ట పడి ధ్వంసం అయి ఉన్న విద్యుత్ వ్యవస్థను గాడి లో పెట్టి ప్రజలందరికి సంక్షేమాన్ని అందించి ఉత్పత్తి పెరుగుదల విధంగా విద్యుత్ ను అందించిన కెసిఆర్ ను ఇబ్బంది పెట్టి పబ్బం గడుపుకోవాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని అన్నారు



# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆదాయం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.15) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య ఖజానాకు శనివారం సమకూరిన ఆదాయం ఆదాయ వివరాలు ఆలయ ఈవో భాస్కరరావు వెల్లడించారు.శనివారం రోజు ఉదయం నుంచి భక్తుల రద్దీ కొనసాగింది.అందులో భాగంగా ప్రధాన బుకింగ్ ద్వారా,విఐపి మరియు బ్రేకింగ్ దర్శనాలు,ప్రసాద విక్రయాలు,సువర్ణ పుష్పార్చన, కళ్యాణకట్ట,వ్రతాలు,యాద రుషి నిలయం, కార్ పార్కింగ్,అన్నదాన విరాళాలు తదితర విభాగాల నుండి మొత్తం కలిపి రూ.40,74,267 ఆదాయం వచ్చిందన్నారు.



# బాధల్లో ఉన్న వారికి అండగా నాయక్ భరోసా

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 15: - ఇటీవల దురదృష్టవశాస్తూ మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత బీపీ నాయక్. స్థానిక ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, బీసీ కాలనీలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాయక్ భరోసా బృందంతో కలిసి బీపీ నాయక్ ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి బాధలను విన్నారు. నాయక్ భరోసా ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు. మనోధర్యంతో ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో బాధ్యతాయుతంగా ప్రస్తుత యువత నడుచుకుంటుందని, నాయక్ భరోసా బృందం అంకితభావంతో సేవ మార్గం ఎంచుకున్నారని, ఇది అభినందించాల్సిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయక్ భరోసా బృందం సభ్యులు సూర్య, గోపి, భరత్, సైదులు, నాగేంద్రబాబు, దుర్గా ప్రసాద్, రమేష్ నాయక్, బాలాజీ, గోపి, తరుణ్, ఉపేంద్ర, హుస్సేన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



# పిల్లల సౌకర్యంతో పాటు మరింత వన్నె తెచ్చే దుస్తులు “తపా” స్టోర్ సొంతం

తేది.15.జూన్.విజయవాడ రూరల్.ఎన్టీఆర్ జిల్లా.జన సముద్రం

విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో జూన్ 14 మరియు 15 తేదీల్లో “వేడ్డింగ్ పాప్‌బిఅప్ షాప్” ఎగ్జిబిషన్ ను ప్రారంభం చేశారు. ప్రముఖ దుస్తుల సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల దుస్తులు,ఆభరణాలు, కాటన్ దుస్తులు ఎగ్జిబిషన్ లో ప్రదర్శన మరియు అమ్మకం చేశారు ఈ కార్యక్రమంలో కిడ్స్ వేర్ రంగంలో “తపా” స్టాల్ లోని చిన్న పిల్లల దుస్తులు ప్రత్యేకంగా నిలిచాయి వాటి ప్రాముఖ్యత మరియు తయారీ విధానం గురించి “తపా” సంస్థ వారు వివరించారు అనంతరం తపా సంస్థ వ్యవస్థాపకులు పవిత్ర మాట్లాడుతూ “ చిన్న పిల్లలకు మరింత అందం తెచ్చేటువంటి దుస్తులే కాకుండా వారి సౌకర్యం మరియు శరీరంనకు అనుకూలంగా ఉండే దుస్తులు మాత్రమే ధరించాలి తల్లి పిల్లలకు ఒకే విధంగా ఒకే మోడల్ దుస్తులు కావాలి అన్న వెంటనే చేసి ఇస్తాము ఫ్యాషన్ డిజైనర్ ఆ దుస్తులు మీద ఎక్కువ రేట్లు పెట్టి విక్రయిస్తారు కానీ, తపా సంస్థ వాటిని దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరలు మరియు నాణ్యతమైన ప్యూర్ కాటన్ అందిస్తున్నాం ఆన్లైన్ ద్వారా కూడా మా సంస్థ వెబ్సైట్ లో సంప

# రైతులకు గుడ్ న్యూస్.. PM కిషన్ డబ్బులు విడుదల తేదీ ఖరారు



జనసముద్రంన్యూస్, జూన్ 15. రైతులకు పంట పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6వేలు ఇస్తున్న విషయం తెలిసిందే. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే పీఎం కిసాన్ డబ్బులు పడతాయని చెప్పారు.ఈ మేరకు పీఎం కిసాన్ 17వ విడుత డబ్బులు ఎప్పుడు ఖాతాల్లో పడతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ నెల 18వ తేదీన రూ.2వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు వెల్లడించారు.కాగా.. ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 18న పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా ఈ డబ్బులను మోదీ విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయాలను వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం పీఎం కిసాన్ పథకం తీసుకొచ్చిందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు. పదేళ్లలో వ్యవసాయ రంగం బలోపేతానికి మోదీ అనేక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ఇక ఇప్పుడు కూడా ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలి సంతకం పీఎం కిసాన్ నిధులపైనే పెట్టడం ఇందుకు నిదర్శనం అని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. కాగా.. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.3.04 లక్షల కోట్లను అర్హులైన వారికి అందించామని ఆయన వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కిసాన్ పథకాన్ని 2018 నుంచి ఈ పథకం అమలుచేస్తున్నారు. దీనికింద అర్హులైన రైతులకు మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున ఏటా రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తున్నారు. ఈ పథకంతో 9.3 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

# గుడివాడ నియోజకవర్గంలో 100 రోజుల్లో నా మార్కు అభివృద్ధి చుపిస్తాను.. ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తా: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.15. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత..... మూడు నెలల్లోనే మొదటి విజయం సాధిస్తాను ఎన్టీఆర్ నియోజకవర్గమైన గుడివాడ ప్రత్యేకతను చాటుతూ.... సమస్యలను పరిష్కరించి.... గుడివాడను అభివృద్ధి వైపు నడుపుతాను తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును..... మర్యాదపూర్వకంగా కలిసిన గుడ్లవల్లేరు, నందివాడ మండలాల రెవెన్యూ శాఖ అధికారులు.... ఉద్యోగులు. ఎమ్మెల్యే రాముకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.... పుష్పగుచ్ఛాలు అందజేసిన అధికారులు.....ఉద్యోగులు.మండలాల్లోని గ్రామాల సమస్యలను అధికారులను అడిగిన ఎమ్మెల్యే రాము..... సమస్యలు పెద్దగా లేవని కొందరు వీఆర్వోలు అనడంతో..... ఆశ్చర్యం వ్యక్తం చేసిన రాము. గతం... ప్రభుత్వాల మాదిరి వ్యవహరించవద్దు.... గ్రామాల అభివృద్ధిలో కీలకమైన రెవెన్యూ శాఖ బాధ్యతగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే రాము. తన పర్యటనలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య.... వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉందని అధికారులకు చెప్పిన ఎమ్మెల్యే రాము. ఎమ్మెల్యే మాటలతో.... ఏకీభవిస్తూ గ్రామాల వారిగా సమస్యలు వివరించిన వీఆర్వోలు. మనమందరం కలిసి.... మన గుడివాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాంఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పేమ్మసాని తనకు సన్నిహితుడు..... రాష్ట్ర ప్రభుత్వం నుండే కాక..... గ్రామాల అభివృద్ధికి కేంద్రం నుండి కూడా నిధులు తెస్తాను. నియోజకవర్గంలోని రెవెన్యూ అధికారులు.... గ్రామాల వారీగా సమస్యల నివేదికను రూపొందించండీ. ప్రతి ఇంటికి మంచినీరు అందించేలా తక్షణ చర్యలు తీసుకుంటాం రోడ్లు, వీధిలైట్లు.... ఇలా ప్రజల సమస్యలను పరిష్కరించి.... అభివృద్ధి వైపు వెళదాం. గ్రామాల అభివృద్ధిలో రెవెన్యూ శాఖ పాత్ర కీలకం.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు దారం నరసింహారావు, పలువురు రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సత్యనారాయణపురం రోడ్డు మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ అధికారులును కోరిన డాక్టర్ మాచర్ల రామకృష్ణ





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.15. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక సత్య నారాయణపురం వార్డులో రోడ్లు గుంతలమయం కావడంతో ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడడంతో ఆ సమస్యను మున్సిపల్ అధికారులకు తెలియజేసి మరమ్మతులు చేయవలసిందిగా కోరిన డాక్టర్ మాచర్ల రామకృష్ణ ఈ సందర్భంగా గుడివాడ పట్టణ సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ సత్యనారాయణపురం వార్డులో నలంద స్కూలు దగ్గర నుంచి బస్టాండ్ వరకు రోడ్డు గుంతలమయంతో ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దయచేసి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఆ రోడ్డుని మరమ్మతులు చేపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని తెలియజేశారు, అదేవిధంగా ఎన్నోసార్లు ఈ రోడ్డు గురించి విన్నపించుకుంటున్న ఏదో తూతూ మంత్రంగా పనిచేసే వెళ్ళిపోతున్నారని తప్పితే సరైన రోడ్డు వేయకపోవడం చాలా దౌర్భాగ్యం, ఇప్పటికైనా చర్యలు తీసుకుని రోడ్డుని మరమ్మతులు చేయవలసిందిగా కోరారు, అర్ధరాత్రి పూట ఈ రోడ్ల మీద వెళ్లిన వాహనాలు గుంతలో పడి ఆసుపత్రి పాలవుతున్నారని దయచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు, యుద్ధ ప్రాతిపదికంగా ఆ రోడ్డును మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని విన్నవించుకున్నారు,



## జూలకంటి బ్రహ్మరెడ్డి విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న కొమెర

జనసముద్రంన్యూస్, జూన్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.



మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో (33,318) గెలిచిన జూలకంటి బ్రహ్మరెడ్డి మొదటి సారిగా నియోజకవర్గం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా టీడీపీ ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కారంపూడి నుండి దుర్గి, మాచర్ల, వెల్దుర్తి వరకు భారీ విజయోత్సవ ర్యాలీ శనివారం తలపెట్టారు . ఈ విజయోత్సవ ర్యాలీ లో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జూలకంటి విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న కేశవరెడ్డి

జనసముద్రంన్యూస్, జూన్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల, కారంపూడి.ఎమ్మెల్యే గా గెలిచి మొదటి సారిగా నియోజకవర్గం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా టీడీపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు కారంపూడి మండలం లోని పేటసన్నెగండ్ల ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి కారంపూడి, దుర్గి, మాచర్ల, వెల్దుర్తి వరుకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు . ఈ విజయోత్సవ ర్యాలీ లో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జూలకంటి విజయోత్సవ ర్యాలీ కి భారీగా తరలి వచ్చిన ప్రజలు

జనసముద్రంన్యూస్, జూన్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

కారంపూడి నుండి దుర్గి, మాచర్ల, వెల్దుర్తి వరుకు తలపెట్టిన జూలకంటి బ్రహ్మరెడ్డి విజయోత్సవ ర్యాలీ కి కారంపూడి మరియు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ర్యాలీ కి వచ్చిన కొంతమందితో బ్రహ్మరెడ్డి కరచాలనం చేయటం విశేషం . ఆయనతో కరచాలనం చేసేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీ పడ్డారు. కార్యకర్తలు పూలు చల్లుతూ ఆయనకు స్వాగతం పలికారు . భారీ క్రేన్ సాయంతో గజమాలను బ్రహ్మరెడ్డి కి వేయటం జరిగింది .





## టిడిపి ఇంచార్జ్ ,కూటమి ఎమ్మెల్యేలను సన్మానించిన తాలూకా పోలీస్ అధికారులు

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 15ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు తాలూకా స్థాయి పోలీస్ అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ బాబు, ఎస్సై నాయక్, ఎస్సై సుభాష్ చంద్రబోస్, ఎస్సై చిన్న పెద్దన్న తాలూకా స్థాయి పోలీసు అధికారులైన సర్కిల్ ఇన్స్పెక్టర్ తో కలిసి సబ్ ఇన్స్పెక్టర్ లందరూ రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారిని అలాగే కూటమి రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ వారిని ప్రత్యేక కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపి రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా మీరు అందించిన సేవా కార్యక్రమాలు మీకు అఖండ విజయం చేకూరిందని ఆనందోత్సాహంతో సన్మానించారు.




## పోలేరమ్మ జాతరలో పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 15

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులువారిపల్లి మండలం ఎల్లాయపల్లె గ్రామపంచాయతీ అప్ప గుంటపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముక్కా .రూపానంద్ రెడ్డి పోలేరమ్మ జాతరలో ముఖ్య అతిథులుగా పాల్గొని పోలేరమ్మ దేవత ఆశీస్సులు పొందారు అంతకుముందు గ్రామస్తులు ప్రత్యేకమైన ఘన స్వాగతం పలికారు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపానంద రెడ్డి వెంట సిగమాల మల్లికార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, యువ నాయకులు ముక్కా. రజనీకాంత్ రెడ్డి, ఓబులవారిపల్లె మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఆకేపాటి ప్రతాపరెడ్డి, జయరామయ్య, వెంకటరమణ రెడ్డి, టి.రాజా, స్థానిక యువ బీసీ నాయకులు ఏనిక .జయ రామయ్య కుమారులు నాగరాజ తదితరులు పాల్గొన్నారు.





## బ్రహ్మన్నకు బ్రహ్మరథం పట్టిన కారంపూడి ప్రజలు,టీడీపీ, జనసేన శ్రేణులు

జనసముద్రంన్యూస్, జూన్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి అఖండ మెజారిటీతో (33,318) విజయం సాధించిన జూలకంటి బ్రహ్మరెడ్డి మొట్టమొదటి సారిగా నియోజకవర్గం లోకి శనివారం అడుగు పెడుతున్న సందర్భంగా కారంపూడి నుండి దుర్గి, మాచర్ల, వెల్దుర్తి మండలం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మొదట పేటసన్నెగండ్ల వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు అనంతరం బ్రహ్మరెడ్డి తన ర్యాలీ ని ప్రారంభించారు . ఈ సందర్భంగా కారంపూడి టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భారీ గజమాలతో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరెడ్డి కి స్వాగతం పలికారు . ముదిరాజ్ మహిళలు బ్రహ్మరెడ్డి కి హారతులు ఇచ్చారు ఈసందర్భంగా బ్రహ్మరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ ర్యాలీలో తెలుగు దేశం,జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బ్రహ్మరెడ్డి కి హారతి ఇచ్చిన ముదిరాజ్ మహిళలు

జనసముద్రంన్యూస్, జూన్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి టౌన్.మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గా అఖండ మెజారిటీతో విజయం సాధించి మొదటి సారిగా నియోజకవర్గం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా కారంపూడి నుండి దుర్గి, మాచర్ల, వెల్దుర్తి వరకు విజయోత్సవ ర్యాలీ ని టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారంపూడి పట్టణంలోని మాచర్ల రోడ్ లో గల ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ లోకి రాగానే ముదిరాజ్ మహిళలు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో బ్రహ్మరెడ్డి కి హారతులు ఇచ్చి బొట్టు పెట్టి దీవించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎర్ర తోట బాల సిద్ధోజ రావు( బాబు).. పార్థివ దేహానికి పూలమాలవేసిన "ఎమ్మెల్యే అరవ శ్రీధర్"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 15 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోకోడూరు మండలం , అంబేత్కర్ నగర్ వాస్తవ్యులు ఎర్రతోట బాల సిద్దోజరావు(బాబు) గారి పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన రైల్వే కోడూరు శాసనసభ్యులు శ్రీ అరవ శ్రీధర్ వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి, అభిమానులు పాల్గొన్నారు .